రామగిరి మండలంలో ఇప్పటివరకు ఫ్యాక్షన్ హత్యలు లేవు

- అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ గా చిత్రీకరిస్తున్నారు
- తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- అనంతపురంలో ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక
- ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు చొరవ చూపాలి
- అధ్యక్షుడు అంజనప్ప నుంచి సభ్యత్వ కార్డును స్వీకరించిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

రామగిరి మండలంలో ఇప్పటివరకు ఎక్కడా ఫ్యాక్షన్ హత్యలు జరగలేదని.. కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇవాళ ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఉద్యోగుల సమస్యలు, ఫించన్లు, రోడ్డు సౌకర్యం, మన్నీల ఎస్సీ కాలనీలో త్రాగునీటి కోసం బోరు వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. వీటన్నింటినీ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. గ్రామంలో నాయకులు ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో చొరవ తీసుకోవాలన్నారు. మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే కుటుంబ సాధికార సారధిలో ప్రతి ఒక్కరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 83 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి.. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. ఇప్పటికే 73 వేల సభ్యత్వాల కార్డులు వచ్చాయని.. వాటిని శ్రీరామనవమి లోపుగా అందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజనప్ప నుంచి ఎమ్మెల్యే సునీత సభ్యత్వం కార్డును తీసుకున్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా వారికి ఇన్సూరెన్స్ వచ్చిందని తెలియజేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయని... గత వైసిపి ప్రభుత్వం

తొలగించిన వాటిని పునరుద్ధరిస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎనిమిది మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సునీత ఫైర్ అయ్యారు. మీ పార్టీ వారు మీ వైపు ఉంటే ఎందుకు వారిని క్యాంపులకు తరలించారో చెప్పాలన్నారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీలోకి మరో నేత వచ్చాడు అన్న కంగారుతో జగన్ రెడ్డి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో లేనిపోని రచ్చ చేస్తున్నాడంటూ ప్రకాష్ రెడ్డిపై మండిపడ్డారు. మాకు ఎంపీపీ గెలవాలన్న ఉద్దేశం ఉండి ఉంటే నువ్వు ఆపలేవన్నారు. ఎన్నికల సమయంలోనే తమను పోటీ చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని.. లేని పక్షంలో 6మండలాల్లో ఎంపీపీలు మా పార్టీ వారే ఉండేవారని సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. అయితే అది ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అసలు రామగిరి మండలంలో ఫ్రాక్షన్ అన్నదే లేదన్నారు. లింగమయ్య ఇంటి పేరును మార్చి కురుబ లింగమయ్య అంటూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని.. వారి సమస్యల పరిష్కారంలో తాము బిజీగా ఉన్నామన్నారు. మేము అనుకుంటే నియోజకవర్గంలోనే కాదు జిల్లాలో కూడా అడుగు పెట్టలేవని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు. రామగిరి మండలంలో ఇప్పటివరకు ఫ్యాక్షన్ హత్యలు లేవు

స్మశానానికి స్థలం కేటాయింపు

గాండ్లపెంట,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

మండల పరిధిలోని తూపల్లి పంచాయతీ వంకపల్లి గ్రామ ప్రజల కోసం స్మశాన నికి స్థలాన్ని కేటాయించడం జరిగింది. వంకపల్లిలో స్మశానానికి స్థలం లేక దాన సంస్కారాలకు ఇబ్బందులు ఎదుర్కొనేవారు అయితే ఈ విషయాన్ని తహసిల్దార్ బాబురావు స్పందించి ఆ గ్రామంలోని సర్వే నంబర్ 767 -6 లెటర్ లో 70 సెంట్లు స్థలాన్ని తూపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి దేవమ్మ కు పట్టాను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ వెంకటరమణారెడ్డి, సర్పంచ్, మాజీ సర్పంచ్ గొడ్డు వెలగల ప్రసాద్ ,శివప్ప నాయుడు, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, జనసేన కన్వీనర్ రవీంద్ర నాయక్, బిజెపి నాయకులు హెచ్ డి ఎస్ కేశవరెడ్డి ఎంపీటీసీ జయరామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ ఆనంద్, చంద్ర,

సిద్ధారెడ్డి, రవీంద్రారెడ్డి, నరసింహులు అక్రమ భాష, దాసి రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే

- రాష్ట్ర జట్టు క్యాంపుకు ధర్మవరం బాలుడు ఎంపిక

ధర్మవరం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

జాతీయ స్థాయిలో ఈ నెల ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు చిత్తూర్ నగరంలో నగరంలో జరిగే ఆంధ్రప్రదేశ్ యూత్ బాస్కెట్బాల్ రాష్ట్ర జట్టు క్యాంపుకు ధర్మవరం పట్టణానికి చెందిన ఎం.కార్తీక్ నాయక్ బాస్కెట్బాల్ క్రీడాకారుడు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీ నుండి 11 వరకు కాకినాడ జిల్లా పిఠాపురం లో జరిగిన లో ఉమ్మడి బాలుర బాస్కెట్బాల్ జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ

ఎంపికయ్యారు అని తెలిపారు.వీరి ఎంపిక పట్ల , ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి ,ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, గవర్నమెంట్ హై స్కూల్ పిడి. నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో రాణి%శి%చి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నేడే సమావేశం

- ఆలయ ఈవో వెంకటేశులు
- అడ హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్

ధర్మవరం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

మే నెలలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల వేడుకల యొక్క ఏర్పాట్లపై ఈ నెల మూడవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆలయంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అడహాక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించుటకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ఉభయ దాతలు, సేవా కార్యకర్తలు, భక్తాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆసక్తి గల పుర ప్రముఖులు పాల్గొని తమ యొక్క విలువైన సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా వారు తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లకు తగిన సన్నాహాలు కూడా ఏర్పాటు చేయుటకు ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

జగనన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన

- వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ వింగ్ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి

బుక్కరాయసముద్రం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో స్వయంగా కలసి వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ మాట్లాడుతూ..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండి, జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని, నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ, అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానన్నారు. ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నాను. ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే

నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని చెప్పడం జరిగింది.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురం - శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేశారు - వారి సమస్యలపై దృష్టి పెట్టండి

- పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది
- అధికారంలో ఉన్నప్పుడు మనపై ఇంకా ఎక్కువ బాధ్యత ఉంటుంది
- పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం
- ధర్మవరంలో ప్రజా దర్బార్ కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కార వేదిక
- రూ.7.68 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు. 12మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు

పంపిణీ చేసిన శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గురికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సాయం అడిగిన వెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం ఇది అని శ్రీరామ్ అన్నారు.

తాడిమర్రి లో 9 న మెగా హెల్త్ క్యాంప్

తాడిమర్రి,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-ఈ నెల 9 వ తేదీన బుధ వారం తాడిమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆద్వర్యం లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడును,రాష్ట్ర స్థాయి నుండి పరీక్షలు చేసే రెండు వాహనములు మరియు అందులో స్పెషలిస్ట్ డాక్టర్స్ కూడా వస్తారు.ఆరోగ్యం బాగా లేని వారికి,దీర్ఘ కాలిక రోగులకు, హైపర్ టెన్షన్,డయాబెటిక్, అలాగే అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు మరియు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించెదరు,కావున మీ గ్రామాలలో వున్న ప్రజలందరికీ తెలియజేసి ఆరోజు జరిగే క్యాంప్ ను విజయవంతం చేయవలసినదిగా డాక్టర్ తెలియజేసారు.క్యాంప్ ఉదయం 8 గంటల నుండి నిర్వహించబడును.మీ గ్రామాలలో వున్న దీర్ఘ కాలిక రోగులను గుర్తించి వారికి క్యాంప్ గురించి అవగాహన కల్పించి వారి పేర్లను రాసుకొని వారందరూ కచ్చితంగా క్యాంప్ కి హాజరు అయ్యే విధంగా చూడాలనిడాక్టర్ కోరారు.క్యాంప్ కి వచ్చే వారి పేర్లను నమోదు చేసుకొని 8 వ తారీఖున జరిగే ఆశా మీటింగ్ రోజు మాకు తెలియ జేయవలసినదిగా డాక్టర్ తెలియజేసారు.

చట్టపరిధిలో గ్రామ ప్రజలు జీవించాలి : రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ధర్మవరం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

గ్రామ ప్రజలందరూ కూడా చట్టపరిధిలోనే జీవించితే సుఖవంతమైన జీవితము లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నేలకోట తండాలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మధ్యానికి బానిస కాకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అలా ఇస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. డైల్ 100, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చినా రూరల్ పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో మహిళా పోలీసులు ఉంటారని, వారికి కూడా సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామములో



కొత్త వ్యక్తులు సంచరించిన యెడల మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలని వారు తెలియజేశారు.

శ్రీరామ నవమి రోజు శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

శ్రీరామ నవమి రోజున శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వారి స్వంత నిధులు 80,000 రూపాయల ఆర్థిక సహకారంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం, సెట్టురు మండల పరిధిలోని కరిడిపల్లి గ్రామం లో ఏర్పాటు అవుతున్న శ్రీ భక్త కనక దాసు విగ్రహం 06-04-2025 శ్రీ రామ నవమి రోజున శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు.కావున ఈ కార్యక్రమానికి శేట్టురు మండలం మరియు నియోజకవర్గంలోని కురుబకుల బాందవులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యర్తలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికీ తెలియచేస్తున్నాం అన్నారు.ఈ సందర్భంగా వారు విగ్రహ దాత శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ నియోజకవర్గ కురుబ

కులస్థులు అందరూ ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని తమ కులభాందవుల తరుపున ఎల్లపుడూ తమ వంతు కృషి ఉంటుందని విగ్రహ కమిటీ తెలియచేసారు.

రక్తదానం చేసిన ప్రాణదాత

పామిడి/టౌన్,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-

మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ కుమారుడు మహేష్ దీర్ఘకాల అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. అక్కడ వైద్యులు రక్తం చాలా తక్కువగా ఉందని, మా సంస్థకు ఫోన్ చేయగా వెంటనే స్పందించి వైఎస్ఆర్సిపి కార్యకర్త అయిన చల్లా సురేంద్రకు కాల్ చేయగా సురేందర్ స్పందించి ఏమాత్రం ఆలోచించకుండా. రక్తం లేకుండా ఎవరు చావకూడదు. అనే నినాదంతో. మానవతా హృదయంతో సురేంద్ర తానే స్వయంగా జిల్లా కేంద్రానికి వచ్చి తన రక్తాన్ని దానం చేశారు. చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న బ్రతికించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.శరీరంలోని నీరు కూడా ఆవిరి అయిపోతున్న ఈ ఎండాకాలంలో రక్తం దానం చేసి సురేంద్ర మానవత వాదిగా నిలిచిపోయాడు. సురేంద్రకు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని సంస్థలు కూడా సురేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. సురేంద్ర మాట్లాడుతూ నా రక్తం అరుదుగా దొరుకుతుంది. నాది బి నెగిటివ్ బ్లడ్ గ్రూప్. ఈ రక్తం ప్రతి పదివేల మందికి ఒకరికి ఉంటుంది. కావున నేను ఎప్పుడూ ఫోన్ చేసినా తప్పకుండా వస్తానని తెలిపారు.. ప్రజాసేవలో అబ్దుల్ కలాం స్వచ్ఛంద సేవా సంస్థ. ముందుంటుందని తెలిపారు.

అందరికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం ప్రభుత్వ ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.94 కోట్లు మంజూరు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.మారు మూల గ్రామంలో సైతం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో 1.94 కోట్ల రూపాయలతో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భవనానికి మాజీ మంత్రి పీవీ చౌదరి మనవడు డాక్టర్ పీవీ ఆదిశేషు తన స్వంత భూమి 1.22 ఎకరాలు ఆసుపత్రి నిర్మాణానికి దానం ఇచ్చారు.ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,టీడీపీ సీనియర్ నాయకులకు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.అనంతరం గ్రామ నాయకులు, ఎమ్మెల్యే అమిలినేని ని,పీవీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో పీవీ చౌదరి కుటుంబ సభ్యులు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ శివన్న, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, క్లస్టర్ ఇంచార్జులు రాళ్లసంతపురం నాగరాజు, సన్న తిమ్మప్ప, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోవింద్ చౌదరి.. మాజీ సర్పంచులు జయప్రకాష్, నరసింహలు, సుధామణి, సురేంద్ర, రామకృష్ణ, సత్యనారాయణ చౌదరి, రాజేష్, గురుమూర్తి, గ్రామ కన్వీనర్ ప్రకాష్, అబ్దుల్లా, గొల్ల మంజునాథ్, అక్కులప్ప, బయన్న, కిషోర్, పీసీ నాగరాజు, రామన్న, లక్ష్మీనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ అక్కులప్ప, రామంజి, కామన్న, రమణ, జయరామ్ ఆరోగ్య సిబ్బంది, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే గ్రీవెన్స్ సెల్

- ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- గ్రీవెన్స్ లో పలు రకాల సమస్యలపై ప్రజల నుంచి 335 అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

అమడుగూరు,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ అదే పనిగా తిప్పుకోవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులకు సూచించారు.బుధవారం ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రజలు ఇచ్చిన సమస్యకు అధికారులు తక్షణ పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పు అని హెచ్చరించారు.ఈ ప్రజా గ్రీవెన్స్ లో భూ సమస్యల అధికంగా వస్తున్నాయనీ, రెవిన్యూ అధికారులు వీటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి భూతగాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ప్రజా గ్రీవెన్స్ లో తిరిగి అవే అర్జీలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీలో అన్ని పనులు పక్కన బెట్టి త్రాగునీటి కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్, రోడ్లు డ్రైనేజీ,లైట్లు ,ఇంటి పట్టాలు ,ఇళ్ల స్థలాల సమస్యలపైన ,గతంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు పెండింగ్ ఉన్నాయని పలువురు లబ్ధిదారులు అర్జీలు ఇచ్చారని ,వీటికి సకాలంలో పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాల్లో విద్యుత్ అధికారుల తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రతి పనికి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి పిర్యాదులు అందుతున్నాయని ఇది మంచి పద్ధతి కాదని అసహనం వ్యక్తం చేశారు. మీ తీరు ఇలా ఉంటే సంబంధిత అధికారులు,సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరించారు. ఓడి చెరువులో ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీళ్లు మరియు అక్రమ కట్టడాలు తో ప్రధాన రహదారి కుంచించుకొని పోతోందని ,రోడ్లు విస్తరణ చేపట్టి రోడ్లు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు. నల్ల మాడ మండలం చౌట కుంటపల్లి లో రైతు వ్యవసాయ సర్వీసుకు 2 ఏళ్లు క్రితం 75000 లు విద్యుత్ అధికారులు తీసుకొని స్వంతానికి వాడుకొని గట్టిగా నిలదీస్తే ఇప్పుడు డిపాజిట్ చెల్లించి ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించారు. బియ్యం తక్కువగా ఇవ్వడం వల్ల రేషన్ కార్డుదారులకు సక్రమంగా బియ్యము అందించలేకపోతున్నామని ఓడిసి నల్లమాడ ,ఆమడ గూరు మండలాలకు చెందిన పలువురు రేషన్ షాప్ డీలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయంపై సివిల్ సప్లై ,రెవిన్యూ ,పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమడ గూరు, ఓడి చెరువు, నల్ల మాడ మండలాల ప్రజల నుంచి సుమారు 335 అర్జీలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు సంబంధించిన తహసిల్దార్లు ఎంపీడీవోలు పంచాయతీరాజ్ ఆరుడబ్ల్యూఎస్ విద్యుత్ హౌసింగ్ ఇరిగేషన్ మెడికల్ ఆఫీసర్లు పశు వైద్యాధికారులు హార్టికల్చర్ వ్యవసాయ అధికారులు ఎన్ఆర్ఈజీఎస్ ,ఐసిడిఎస్ ,ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మూడు మండలాల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి మైలే శివశంకర్ , మాజీ జెడ్పీటీసీలు పిట్ట ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కూటమి పార్టీల నాయకులు పీట్ల సుధాకర్ ,తుమ్మల మహబూబ్ బాషా, బొడ్డు జయన్న ,జాకీర్ ,నిజాం ఓబుల్ రెడ్డి , అంజనప్ప , దొన్నికోట కేశవరెడ్డి, రమణ, బోర్ రమణ ,కంచి సురేష్ ,ఘంటా శ్రీనివాస్ ,సుధాకర్ , కృష్ణారెడ్డి ,రాజారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ,జొళి బాబా, అరిఫ్, వైదేహి , కుమార్ , పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.డబురువారి పల్లిలో ఎస్సీ కుటుంబాన్ని ఎమ్మెల్యే,మాజీ మంత్రి పరామర్శ డబురువారి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన కిష్టమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్లు పరామర్శించారు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం విజయవంతం

- ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ

అనంతపురం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపుమేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, జిల్లా ఫ్యాప్టో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మండుటెండలను ఏమాత్రం లెక్కచేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆర్థిక ఆర్థికేతర సమస్యల మీద ప్లకార్డులతో నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో కమిటీ సభ్యులు మరియు మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి కమిటీ ని వేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డిఎలను ఇవ్వాలని, ఆర్జిత సెలవుల నగదు బకాయిలను ఇవ్వాలని, 2003 డి ఎస్ సి వారికి పాత పెన్షన్ పథకం ఇవ్వాలని, సిపిఎస్, జిపిఎస్ ను రద్దు పరిచి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని, జిఒ 117 ను రద్దు పరిచి ఇంగ్లీషు మీడియం తో పాటు తెలుగు మీడియం ను కూడా ప్రవేశ పెట్టాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి అర్హత గల ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్ లతో దాదాపు 600 పందల పై బడి ఉపాధ్యాయులు జిల్లా నలుమూలల నుండి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన చేపట్టి కలెక్టర్ కి



వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం,కో చైర్మన్లు ఓబులేషు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరర్లు గోవిందరాజులు, రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రెహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, రామాంజనేయులు, లింగమయ్య, గోపాల్ రెడ్డి, మల్లికార్జున, ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర నాయకులు సుబ్బయ్య, సూర్యుడు, పాతిరెడ్డి, కులశేఖర్ రెడ్డి, నరసింహులు, మద్దతు తెలిపిన అసోసియేషన్ అమరావతి సంఘాల నాయకులు అక్కులప్ప, గోవింద్ రెడ్డి, తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉరాలు కొట్టె కళాకారుల కళను మెచ్చి లక్ష ప్రోచ్చహాక నగదు బహుమతి : ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
కళ్యాణదుర్గంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఆరాధ్య దైవం అక్కమాంబ జాతర సందర్భంగా ఉరుముల కళాకారులు తమ కళను అద్భుతంగా ప్రదర్శించారని అందుకు వారిని ప్రజావేదిక వద్ద ఘనంగా వారిని సన్మానించి వారికి ప్రోత్సాహకంగా లక్ష రూపాయల నగదును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు.వారందరు ఎంత గానో సంతోషముతో ఎమ్ఎల్ ఏ కి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్,అక్కమాంబ ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ కౌన్సిలర్ గోపాల్, కోసంకి రాజశేఖర్, గోళ్ళ రమేష్, గోళ్ళ బొజ్జన్న, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప,మల్లికార్జున, మల్లిపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాట్టప్ప గారి రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం కుటుంబ సభ్యులతో కలిసి అనునిత్యం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి.

అక్కమ్మ గుడి ఉండి లెక్కింపు : కమిటీ చైర్మన్

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
కళ్యాణదుర్గం మండలం అక్కుమాంబ జాతర సందర్భంగా ఉండి లెక్కింపు కార్యక్రమం చైర్మన్ పద్మావతి ఆధ్వర్యంలోకమిటీ సభ్యులు పెద్దలు మధ్యలో ఉండి లెక్కింపు జరిగినది. వస్తు రూపములో వచ్చిన వస్తు వివరాలు : వెండి పట్టి ఒకటి,కాలుమెట్టి ఒకటి,చినిగిపోయిన నోట్లు పది రూపాయలు ఐదు,భక్తులు విరాళాలు వెండి విరాళాలు :6 ఆరు పెద్ద గొడుగులు,19 మీడియం,3 మూడో రకం 45చిన్న గొడుగులు వెండివి,ఉయాలు 5,వెండి కండ్లు రెండు 2,వెండి మొఖాలు రెండు,మూడు నాగుపడుదులు భక్తులు అమ్మవారికి సమర్పించినవిమొత్తం 7 మంది అక్కమ్మ దేవతలకు 70 గొడుగులు వెండి మరియు ఉండి రూపములో చందా రూపములో భక్తులనుండివచ్చిన నగదు3.35.625.నగదు వచ్చినది ప్రతి సంవత్సరము అమ్మ వారికి ఆదాయం పెరుగుతుంది.

గోరిదిండ్ల ముట్టళ్ళలో యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
బ్రహ్మసముద్రం మండలం ముప్పులకుంట గ్రామానికి చెందిన వన్నూరుస్వామి (19) అనే యువకుడు ఆత్మకూరు మండలం గోరిదిండ్ల ముట్టల గ్రామ సమీపంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గొర్రెల కాపరిగా వెళ్లి విగతాజీవిగా ఉరివేసుకుని కనబడటంతో మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరై విలపించారు.ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని అనంతపురం ప్రభుత్వం అస్పత్రికి తరలిచారు.

భర్త పింఛన్ భార్యకు కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనం

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన హరిజన వన్నూరుప్పకు దప్పు కళాకారుల కింద పింఛన్ వచ్చేది ఆయన గత నెలలో అనారోగ్యంతో మృతి చెందడంతో నేడు ఆయన భార్యకు తెలుగుదేశం,కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చొరవతో పింఛన్ మంజూరు చేయడం జరిగింది.కొత్తగా వచ్చిన పింఛన్ ను స్థానిక నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మారుతి కుమార్,కురుబ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర మోహన్,వీఆర్వో మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ మంజునాథ్, నాయకులు నాగిరెడ్డి, తలారి చంద్రమౌళి,హనుమంతు,బ్రాహ్మయ్య,వెంకటేషులు, భార్య మల్లమ్మకు అందజేశారు.

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది : ప్రిన్సిపాల్ మహాలక్ష్మి

ధర్మవరం,ఏప్రిల్ 02.అక్షర టైమ్స్:-
ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రిన్సిపాల్ మహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు మల్లికార్జున ప్రభాకర్ పెద్దన్న తదితరులు మండల పరిధిలోని పలు గ్రామాలలో, పట్టణంలోని ముఖ్యమైన కూడలిలలో వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహాలక్ష్మి మాట్లాడుతూ నైపుణ్యం, అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన జరుపుతున్నామని, ప్రతి సంవత్సరం మంచి ఫలితాలను వస్తూ పట్టణములో ఓ మంచి గుర్తింపు కలిగిన పాఠశాలగా ఉందని వారు తెలిపారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజుల బెదద ఉంటుందని, అదే ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం ద్వారా ఎటువంటి డబ్బు తీసుకోకుండా ఉత్తమమైన బోధనను బోధించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తించడం జరుగుతుందని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, యోగ, ఆరోగ్యంలాంటి వాళ్ళ విషయాలను కూడా కళాశాలలో నేర్పించడం జరుగుతుందన్నారు. కావున పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన విద్యార్థులను తల్లిదండ్రులు మా ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ కు, ద్వితీయ సంవత్సరానికి చేర్పించాలని వారు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, తద్వారా మా కళాశాలలో బాలికల సంఖ్య పెంచేందుకు తాము కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మాజీ మంత్రికి ఆహ్వానించిన కమిటీ సభ్యులు

ఆమడగూరు,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్%ఎ%నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి,ఏప్రిల్ 14వ తేదీన అమడగూరు కి రావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంరాజు నరసింహులు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మరియు శాసనసభ్యులు సింధూర రెడ్డికి అందజేశారు.పుట్టపర్తి నియోజకవర్గం
ఓడిసి మండల కేంద్రంలోని వెంకట సాయి ఐటిఐ ప్రాంగణంలో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం అమడగూరు మండలం అంబేద్కర్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే సింధూర రెడ్డిని కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ..పుట్టపర్తి నియోజకవర్గంలోనీ అన్ని మండలాలలో తనే విగ్రహాలను ఏర్పాటు చేయించి ఎస్సీ ఎస్టీ బీసీలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మేము తప్పక రావడమే కాకుండా తమ వంతుగా ఆ రోజు సమావేశానికి విచ్చేయు నియోజకవర్గ ప్రజలందరికీ,అంబేద్కర్ ఆశయ సాధకులుకు అందరికీ కూడా రుచికరమైనటువంటి బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తాన ని అక్కడే ఉన్న మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి కి ఆ బాధ్యతను అప్పగించారు.
బడుగు వర్గాలకు బాటలు వేసిన భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ హీరో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ఆశయ సాధనలో పని చేసే వారందరికీ నిరంతరం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని మాజీ మంత్రివర్యులు మరియు పల్లె సింధూర రెడ్డి అంబేద్కర్ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ కాలే నాయక్,అమడ గూరు మండలం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఉపాధ్యక్షులు గంగాధర్,రామకృష్ణ ఉత్తప్ప,రవిచంద్ర,ఏ రామంజులు,ఈశ్వరప్ప,రామప్ప, మంజునాథ్,రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి యుటిఎఫ్ మోడల్ పేపర్స్ విద్యార్థులకు మంచి ఉపయోగాన్ని కలిగించాయి - సెట్టిపి జయ చంద్రారెడ్డి

ధర్మవరం,ఏప్రిల్ 02,అక్షర టైమ్స్:-
మార్చి నెలలో రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులకు యుటిఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడి, ఉత్తీర్ణత తో పాటు అధిక మార్కులు వచ్చే అవకాశం రావడం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులుతెలిపారుసెట్టిపి జయచంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ వికాసంలో యుటిఎఫ్ ప్రముఖ పాత్ర వహించిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షల్లో యుటిఎఫ్ తయారుచేసిన మోడల్ టెస్ట్ పేపర్లో అన్ని విషయాలలో 70 మార్కులకు పైగా రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇందులో భాగంగా తెలుగులో 74 మార్కులు, హిందీలో 85 మార్కులు, ఆంగ్లంలో 43 మార్కులు, గణితములో 85 మార్కులు, ఫిజికల్ సైన్స్ అండ్ బయాలజీ సైన్స్ లో 76 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 74 మార్కులు రావడం జరిగిందని తెలిపారు. విద్యారంగ వికాసములో యుటిఎఫ్ గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమంలో కూడా అగ్రగామి సంఘముగా ఉంటూ విద్యార్థుల వికాసం కోసం కృషి చేస్తున్న సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. పదవ తరగతి పుస్తకాలను చదువుతూనే పరీక్షలు దగ్గరగా వచ్చేటప్పటికి విద్యార్థులకు కరదీపికగా భరోసాను ఇచ్చే విధంగా తాము మోడల్ టెస్ట్ పేపర్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లను సీనియర్లు తయారు చేయడం జరిగిందని, ఇంతటి మార్కులు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో 1,59,000 ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు, 25,000 మంది తెలుగు మీడియం విద్యార్థులకు మా మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్లు ఇంత ఆదరణ పొందడానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రధాన భూమిక పోషించడం జరిగిందని వారు తెలిపారు. యుటిఎఫ్ చేపట్టిన ఏ పని అయినా సరే చిత్తశుద్ధితో అందరికీ ఉపయోగపడే తీరులో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం - 20 మంది రైతులకు దాదాపు 45,27,656 రూ జమ

ఉరవకొండ,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
హంద్రీనీవా పిల్లకాలువ నిర్మాణం కోసం భూమిని కోల్పోయిన లత్తవరం గ్రామానికి చెందిన 20 మంది రైతులకు దాదాపు 45,27,656 రూపాయలను ప్రభుత్వం రెండో విడత నష్టపరిహారం విడుదల చేసింది. లతవరం గ్రామంలోని రైతుల ఖాతాలలో నగదు జమ అయిన వివరాలు కళ్ళల వీరనారాయణకు 466742రూ..,కళ్ళల చంద్రమౌళి 466742రూ..పి.గోవిందమ్మ 160710రూ. 4.పాలడుగు చిన్న రామలింగప్ప,180798, చిలుకా హనుమంతప్ప 140621,బోధపాటి మధు 231021, బోధపాటి ప్రభాకర్ 130576, బోధపాటి దివాకర్ 130576,బోధపాటి వెంకమ్మ 125557, అనసూయమ్మ 125557, పెద్ద ఆంజనేయులు 180801,విశ్వనాథ్ 90399,రామకృష్ణ%o/శ% చిన్న ఆంజనేయులు 90399, శ్రీనివాసులు%o/శ% వెంకటేశులు 190844,సుంకన్న%o/శ% సుంకన్న 200880, బత్తల సుంకన్న 223124, బోయ సుంకమ్మ 696151, బోయ క్రిష్టమ్మ 696151 రూపాయలను గ్రామ రైతుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు లత్తవరం గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. %యిష్టఅం ఎవంయిస్త్రవ ఘుం వనత్వనగ

హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పట్టణంలో కరపత్రాలు విడుదల

- సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున

రాయదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్గా ప్రకటించింది. వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురము జిల్లాలో మామిడి, అరటి, చీనీ, బత్తాయి, దానిమ్మ, టమాట, మిర్చి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉన్నది. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువైనాయి. పండించిన పంటలకు మద్దతు ధరలు లేవు. పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు కోల్ట్ స్టోరేజ్లు, గోడౌను వసతులు మృగ్యం, ప్రాసెసింగ్ యూనిట్లు మరియు అమరెంద్ర పరిశ్రమలు స్థాపన జరగాల్సి ఉన్నది. సంచించిన్న వంటలు ధరలు పొందడానికి ఇతర ప్రాంతాలకు పంపడానికి రవాణా సౌకర్యం లేదు. ఎగుమతులు చేయడానికి సరైన రవాణా లేదు. 90శాతం వరకు సబ్సిడితో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికి 800 అడుగుల వరకు ఉచితంగా వేయ్యాలి. ప్రతి గ్రామంలో రైతు సేవ కేంద్రాలకు అనుబంధంగా గోల్డ్ స్టోరేజ్ నిర్మాణం జరగాలి. ఊరు పంటలు వేసుకునేందుకు వీలుగా భూసార పరీక్షలు మరియు బోరుబావి ఉన్న రైతులకు నీటిసారపర నిర్వహించి ఉచిత పత్రాలు అందించాలి. చిన్న, సన్నకారు, పేద రైతులకు కూరగాయ పంటలు విత్తనాలు 75 శాతం సబ్సిడీపై ఇవ్వాలి. పండ్ల తోటల పెంపకంలో కొమ్మ కత్తిరింపుల కొరకు కత్తెర్లు, పూనింగ్. మరియు చిక్కాలు అందించాలి. కూరగాయ పంటల విస్తరణలో భాగంగా శాశ్వత పందిర్లు మరియు తాలా పందిర్లకు 75 శాతం రాయితీ ఇవ్వాలనీ తెలియజేశారు ఉద్యాన పంటల సాగులో మేలైన నీటి యాజమాన్యం కొరకు నీటి కుంటలు విస్తారంగా త్రవ్వుకునేం వీలు కల్పించాలి. రాబోయే వేసవి, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా పంటలను బతికించుకునేందుకు ట్యాం పైపులను వినియోగించి నీటి సరఫరాకు అవసరమైన నిధులు విడుదల చెయ్యాలి. ఉద్యాన యాంత్రీక పథకం ద్వారా పవర్ టిల్లర్, పవర్ వీడర్లు, బ్రెష్ కట్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ (స్ప్రేయర్లు, ట్రా మౌంటెడ్ స్ప్రేయర్లు 75 శాతం సబ్సిడీ తో అవసరమైన రైతులందరికీ అందించాలి. ఆధునిక పద్ధతి కూరగాయలు మరియు పూల సాగును ప్రోత్సహించేందుకు పాలీహౌస్లు మరియు ఇన్సెస్టతో కూడిన నర్సరీ పెంచుకునేందుకు అవకాశం కల్పించాలి. పంట కోతల అనంతరం కూరగాయలు, పండ్ల గ్రేడింగ్ మరియ నిల్వ చేసుకునేందుకు వీలుగా 75 శాతం సబ్సిడీపై ప్యాక్లు, శిల్పాలిన్ పట్టలు, ప్లాస్టిక్ ప్రా అందించాలి.వ్యవసాయరంగానికి పంటల భీమా పథకాన్ని అనుసంధానించాలనీ కోరారు తమలపాకు తోటు పెంచుకునేందుకు అవసరమైన అవిశ విత్తనాలు సబ్సిడీపై అందించాలి. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్సు అనుసరించి రైతాంగానికి పావలా = బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలి. కూరగాయలు, పూలు, పండ్లు తదితర ఉద్యాన పంటలన్నిం మద్దతు ధరలు నిర్ణయించాలి. మామిడి, అరటి, మిర్చి, జీడిమామిడి పంటలకు ప్రత్యేక బోర్డులు ఏరా చేసి అమ్మకాలు, కొనుగోళ్ళ ప్రక్రియ బోర్డుల ద్వారానే నిర్వహించాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు అన్ని జిల్లాల నుండి రైతులు సదస్సుకు హాజరు కానున్నారు. సమస్యల పరిష్కారం దిశగా సదస్సులో తీర్మానించే అంశాలను కేంద్ర, ప్రభుత్వాల దృష్టికి తేవాల్సి ఉన్నది. అన్నీ తెలియజేశారు అందుకోసం ఏప్రియల్ 8 (మంగళవారం)న అనంతపురములో ఉద్యాన రైతుల సదస్సులో రైతాంగం పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతరం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ తాలూక ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న గాంధీనగర్ కాలనీ శాఖ రుద్ర రమంజి తదితరుల పాల్గొన్నారు.

SVGM నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ టీ.శైలజరాణి

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
SVGM ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం నూతన %భీూజ% ప్రిన్సిపాల్ గా సీనియర్ అధ్యాపకులు డాక్టర్ %ం% శైలజరాణి బాధ్యతలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల లో అకాడమిక్ మరియు నాన్ అకాడమిక్ అంశాలు ను దృష్టిలో ఉంచుకొని, కళాశాల మరియు విద్యార్థుల అబ్యున్నతికు పాటు పడుదాం అని అందరి సహకారం తో అందరూ బాధ్యతగా పని చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లోమార్చ్ 31.తేదీన రిటైర్డ్ ఐన ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి ఆమెకు అన్నీ విషయాలు తెలియచేసి కళాశాల బాధ్యత గౌరవంగా అప్పగించారు ఈ సమయం లో అధ్యాపకులు శేషయ్య,శ్యామ్ ప్రసాద్, జోష్ణ, సూర్యనాగిరెడ్డి,కవిత, ప్రభావతి, చముందేశ్వరమ్మా, రాధాకృష్ణ అధ్యాపకేతర సిబ్బంది మహ్మద్ అలీ, రామకృష్ణ, ఓబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తను విస్మరించొద్దు : ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
మన ప్రభుత్వ అభివృద్ధితో రానున్న రెండేళ్లలో వైసీపీ జెండా కనుమరుగవుతుంది.తెలుగుదేశం పార్టీకి కష్ట పడే కార్యకర్తలు ఉండటం వారి కోసం తెలుగుదేశం పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిదిని ఏర్పాటు చేయడం చాలా గర్వకారణమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు ప్రజావేదికలో ఏంఎల్ఏ అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో శెట్టూరు, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, పాలబండ్ల శ్రీరాములు,మండల స్థాయి, బూతు స్థాయి నాయకులతో సాధికార సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూతు లోను 60 మందికి ఇద్దరు సాధికార మిత్రలను ఎంపిక చేయాల్సి ఉంటుందని అందులో కూడా ఒకరు మహిళ, ఒకరు మగ వారు ఉండాల్సి ఉంటుందని తెలిపారు.. టీడీపీ పార్టీ అంటేనే పార్టీ కోసం పనిచేసే నికార్సయిన కార్యకర్తలు ఉండటమని, కావున గ్రామాల్లో బూతుల వారిగా ఎలాంటి గ్రూపులు లేకుండా అందరికి న్యాయం చేసేలా చూడాలని తెలిపారు.. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ తప్పకుండా నమ్మిన కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలని ఇదే మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ బాబు గారు చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామాల బూతుల వారిగా ఓటర్ల లిస్టు ఇచ్చామని అందులో ఓటర్ వెరిఫికేషన్ చేసి సాధికార మిత్రలను ఎంపిక చేయాలన్నారు..మన కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో మరో రెండేళ్లలో వైసీపీ జండా కూడా కనుమరుగౌతుందన్నారు. రాబోయే స్థానికసంస్థ ఎన్నికలలో ఒక్క ఎంపీటీసీ, ఒక్క మున్సిపల్ కౌన్సిలర్, ఒక్క సర్పంచి పదవికి కూడా వైసిపి పార్టీకి రాదన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు సర్పంచులు తిమ్మరాజు, సందీప్, మల్లికార్జున, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్, మాజీ ఎంపీపీ వన్నూరుస్వామి, బీసీ సెల్ నాయ్యకుడు నగేష్, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, గోళ్ళ రమేష్, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మారుతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ వారి ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

కళ్యాణదుర్గం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
విశ్వావసునామ సంవత్సర ఉగాది సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కళ్యాణదుర్గం శాఖ ఆధ్వర్యంలో తెలుగు కాలమానినిఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు %+%.వెంకట రమణ గారు మాట్లాడుతూ తెలుగు మాసాలకు అనుగుణంగా రూపొందించారు అన్నారు. అదేవిధంగా హిందూధర్మ, దేవాలయాల పర్యవేక్షణకు విశ్వహిందూ పరిషత్ పనిచేస్తోంది అన్నారు. కుల,వర్గ, ప్రాంత, భాషా బేధాలకు అతీతంగా హిందూ సమాజాన్ని ఏకం చేయడం లక్ష్యంగా %ఎ.న్ఱ%. పనిచేస్తుంది. అన్నారు. హిందూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే హిందువులంతా తమతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి లోపలే కులం గడప దాటితే హిందువులం అని ఉద్ఘాటించారు.ఈ విశ్వావసు నామ సంవత్సరం హిందువులలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు శేట్టురు మాజీ ప్రెసిడెంట్ రమేష్,పాండురంగ, మేడా నాగభూషణం,పూజారి నరేష్, కునే సాయినాథ, దుర్గవాహిని, సౌందర్య, మంజుల, లత, తదితరులు పాల్గొన్నారు.

మీ అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం

- అంత ఉబలాటం ఉంటే స్థానిక సంస్థలు రద్దు చేసి ఎన్నికలకు రండి
- ఈనెల 8న కురుబ లింగమయ్య కుటుంబానికి వైయస్ జగన్ పరామర్శ
- పది నెలల కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి సర్కారు విఫలం
- ఐదేళ్ల జగన్ పాలనలో లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.2.72 లక్షల కోట్లు
- గడిచిన 10 నెలల్లో పింఛన్ల పంపిణీకే పరిమితమైన ప్రభుత్వం
- ఇప్పటికే ఏకంగా 3 లక్షల మందికి పైగా పింఛన్లు కోత
- నీళ్లు ఏమయ్యాయో ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?
- ప్రజలు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది మీరు సంపాదించుకోవడానికా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న

అనంతపురం,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు తన పార్టీలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి. ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని పరిటాల సునీతే స్వయంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ విషయంలో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా? శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కూడా చేతులెత్తేశారు.. ఎస్పీలతో కూడా నేను మాట్లాడాను. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పోలీస్స్టేషన్లు తీసేయమంటే తీసి వేయడానికి సిద్ధంగా ఉన్నారా? అని అడిగాను. రామగిరి మండలంలో జరిగిన అరాచకానికి కారణం ఎవరు? మా సింబల్ పై గెలిచిన వాళ్లను ఎలా తీసుకెళ్తారు? మిమ్మల్ని ఎదిరిస్తే మనుషుల్ని చంపేస్తారా? పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుంది. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్మోహన్రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారు" అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

- 10 నెలలుగా చంద్రబాబు ప్రచార ఆర్భాటం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సిలిండర్లు మాత్రమే అరకొరగా అందిస్తున్నారని తెలిపారు. పాత సీసాలో కొత్త సారా అన్నట్లు కొత్త కొత్త పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఉగాది రోజున పీ%-%4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారు. చంద్రబాబు చెబుతున్న పీ%-%4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎమ్మెల్యేలు గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ తర్వాత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. చెప్పిన అపద్ధాన్ని మళ్లీ చెప్పకుండా చంద్రబాబు కాలయాపన చేస్తున్నారన్నారు.

- భ్రమల్లో తేలుతున్న చంద్రబాబు

రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు భ్రమల్లో తేలిపోతూ ప్రజలను ఊహాలోకంలో తిరిగేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు. ధనవంతులను పేదలకు అనుసంధానం చేస్తానని చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు.

- సీఎం హోదాలో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం

జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు. భవిష్యత్లో చంద్రబాబు అందించే పథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. మళ్లీ మధ్యవర్తులను రంగంలోకి దించుతారా? అని అడిగారు. 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని, కానీ ఏనాడూ శాచ్యులేషన్ పద్ధతిలో పథకాలను తీసుకురాలేదన్నారు. తొలిసారిగా వైఎస్ రాజశేఖరరెడ్డి పింఛన్ల పంపిణీలో శాచ్యులేషన్ తెచ్చారని, ఆ తర్వాత వైఎస్ జగన్ ఒక అడుగు ముందుకు వేసి అన్ని సంక్షేమ పథకాలను శాచ్యులేషన్ పద్ధతిలో అందించారని గుర్తు చేశారు.

- 10 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్ల కోత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల 742 పింఛన్దారులు ఉండేవారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్లో 63 లక్షల 27 వేల మందికి మాత్రమే పింఛన్ మంజూరు చేశారని తెలిపారు. అంటే 10 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షలకు పైగా పింఛన్లను కోత పెట్టారన్నారు. ఒక్క అనంతపురం నగరంలో మాత్రమే వెయ్యి మందికి పైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతున్నారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో పింఛన్ల కోసం రూ.27 వేల కోట్లు కేటాయించారని, వాస్తవానికి ఇప్పుడున్న పింఛన్దారుల కోసమే రూ.33,800 కోట్ల అవసరం అవుతాయని చెప్పారు. దీన్ని బట్టి భవిష్యత్లో పింఛన్లలో మరింత కోత తప్పదని తెలుస్తోందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 17 లక్షల నుంచి 20 లక్షల మంది ఉన్నారని, వాళ్లకు పింఛన్లు ఎప్పుడు ఇస్తారు? అని అన్నారు.

- తల్లికి వందనంలోనూ కోతలే..!

తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణంగా జూన్ మాసంలో స్కూళ్లు తెరిచాక ఆ నెలాఖరుకు ఎంత మంది విద్యార్థులు ఉన్నారన్న వివరాలు వస్తాయని తెలిపారు. అయితే స్కూళ్లు తెరుచుకోకముందు ఇస్తామని చెప్పడం అంటే ప్రజలను మరోసారి మోసం చేస్తూ కోతలు పెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇక 19 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ 10 నెలల్లో ఒక్క నిరుద్యోగికైనా రూ.3 వేలు ఇచ్చారా? అని అడిగారు. 10 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.30 వేలు చంద్రబాబు బాకీ పడ్డారన్నారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి తొలి ఏడాది ఎగనామం పెట్టారన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ఒక వైపు కరువు, మరోవైపు అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నా రైతులు పండించిన పంటకు మాత్రమే ధర రావడం లేదన్నారు. దళారులు రాజ్యం ఏలుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు చెప్పారు.

- 55 టీఎంసీలు 55 వేల ఎకరాలకేనా?

గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీనీవా) ద్వారా సుమారు 55 టీఎంసీలు వస్తే కేవలం 55 వేల ఎకరాలకు అందించినట్లు సాక్షాత్తూ కలెక్టర్ ప్రకటించారంటే ఇంతకంటే దురదృష్టకరం ఇంకొకటి ఉంటుందా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. "జిల్లాకు 30.9 టీఎంసీల హెచ్ఎల్సీ ద్వారా వచ్చాయి. 24 టీఎంసీలు హంద్రీనీవా ద్వారా వచ్చాయి. ఒక టీఎంసీ 9 వేల ఎకరాలకు రావాలి. అంటే దాదాపు 4.50 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ ఇవ్వాల్సి ఉంటే కేవలం 55 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారని స్వయంగా కలెక్టరే ప్రకటించారు. పోనీ పీఏబీఆర్లో 5 టీఎంసీలు నిల్వ చేసుకున్నారా అంటే ప్రస్తుతం కేవలం 2.7 టీఎంసీ ఉన్నాయి. ఇక పెనకచెర్లలో 0.5 టీఎంసీలు కూడా లేవు. 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే ఇచ్చారంటే మిగతా నీళ్లు ఎక్కడకు వెళ్లాయి? సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అడగాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?" అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు మాత్రం సంపాదనలో మునిగిపోయారని మండిపడ్డారు. ఇందుకేనా ప్రజలు మీకు తిరుగులేని మెజార్జీ ఇచ్చింది? అని ప్రశ్నించారు.

ఘనంగా చౌడేశ్వరీ స్కూల్ డే కార్యక్రమం - ఆకట్టుకున్న విద్యార్థుల డ్యాన్స్ లు

అమడగూరు,ఏప్రిల్02.అక్షర టైమ్స్:-
మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరీ విద్యాలయంలో పాఠశాల దినోత్సవం (స్కూల్ డే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ జంగం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటీసి లు పొట్ట పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షులు సురేష్ కుమార్ లు హాజరయ్యారు.సమావేశాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మంచి నడవడికలను అలవరుచుకోవాలని అన్నారు. ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాకారం చేసుకోవాలన్నారు.అంతేకాక విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటానికి తల్లిదండ్రులు కూడా శ్రద్ద తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాయంత్రం రెండు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు ఆటపాటలతో ఊర్రుతలుగించారు. చిన్నారులు డ్యాన్స్ లతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED AND 0WNED BY B.JAVEED BASHA printed at M/s Aliya Publcation, #7-235-A Maniyar Street, Near Main bazar, Tadipairi - 515411, Anantapuram District , Andhra pradesh Published at M/S Aliya Publications.# 7-235-A. Maniyar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B.JAVEED BASHA RNI.NO : APTEL/2022/90211 Cell: 8330922220 Email: akshratimes@gmal.com